హంద్రీ-నీవా పనులకు రూ.1,323.75 కోట్లు

•భూళీ చెరువులను నింపాలని ఆదేశం

•సింగిల్ ప్యాకేజీగా పనులు చేపట్టేలా ప్రతిపాదన

•రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి, ఆంధ్రప్రభ : హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ఫేజ్-2లో మిగిలిన మెయిన్ కెనాల్, సీసీ లైనింగ్, నీవా బ్రాంచ్ కెనాల్ పనుల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,323.75 కోట్ల బిపాలసా అనుమతులు మంజూరు చేయడంపై రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో మెయిన్ కెనాల్ పనులు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో నేనుమూరు రూ.350 కోట్ల విలువైన పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. మిగిలిన మెయిన్ కెనాల్ పనులను ఒకే ప్యాకేజీగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పనులు పూర్తయితే హెచ్ఎన్ఎస్ఎస్ పూర్తి సామర్థ్యంతో పనిచేసి కేవీ పల్లి, గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి, రాయచోటి, వీలేరు, చిత్తూరు ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు మరింత సమర్థంగా అందుతుందని మంత్రి తెలిపారు. అలాగే భూళీ చెరువులను నింపడంతో పాటు శ్రీనివాసపురం, అడవిపల్లి రిజర్వాయర్ల అనుసంధానానికి కూడా ఈ పనులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు, సాగునీటి భద్రత కల్పించడంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

ఎఫ్‌సీవీ పాగాకు కొనుగోళ్లు వేగవంతం

• రైతులకు మెరుగైన ధర దక్కేలా చర్యలు •పొగాకు బోర్డు ఉన్నతాధికారులకు సూచన

•మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, ఆంధ్రప్రభ : ఎఫ్‌సీవీ పొగాకు వేలాలు, కొనుగోళ్ల తీరుతెన్నులపై మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పొగాకు బోర్డు సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోళ్ల వేగం పెరగడం, నో-బిడ్ శాతం క్రమంగా తగ్గుతుండటం పాను కూల పరిణామమని పేర్కొన్న మంత్రి, ఇదే వేగా న్ని కొనసాగిస్తూ రైతులకు మరింత మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు 117 వేలాలు పూర్తయ్యాయని, సుమారు 60 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు జరిగిందని, ప్రస్తుతం సగటు ధర కిలోకు సుమారు రూ.210 వద్ద కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు. ఇటీవల రోజుల్లో కొనుగోళ్ల వేగం పుంజుకుని రోజుకు సగటున 1.5 నుంచి 2 మిలియన్ కిలోల వరకు అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. అదే సమయంలో నో-బిడ్ శాతం క్రమంగా తగ్గుతూ రావడం రైతులకు ఊరటనిచ్చే పరిణామమని మంత్రి పేర్కొన్నారు. పొగాకు రైతుల ప్రయోజనాల ప్రాధాన్యంగా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పొగాకు కొనుగోలు కంపెనీలు, బ్రీడర్లతో మరోసారి చర్చించి కొనుగోళ్ల పరిమాణాన్ని పెంచాలని, 'నో-బిడ్స్'ను మరింత తగ్గించాలని పొగాకు బోర్డు అధికారులకు సూచించారు.



ముఖ్యంగా రైతులకు లభిస్తున్న సగటు ధర మరింత పెరిగేలా కంపెనీలు, బ్రీడర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా వేలాలు, కొనుగోళ్ల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు మెరుగైన ధర దక్కేలా పొగాకు బోర్డు, కొనుగోలు కంపెనీలు, బ్రీడర్లతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బీజేపీ నూతన కార్యవర్గానికి పవన్ శుభాకాంక్షలు

అమరావతి, ఆంధ్రప్రభ: బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన దగ్గుబాటి పురందేశ్వరి, రాం మాధవ్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో బీజేపీకి సంబంధించిన అన్ని విభాగాలకు సంయుక్త సమన్వయ కర్తగా ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో వీరికి అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని జనసేనాని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ నూతన జాతీయ కార్యవర్గానికి ఎంపికైన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో దేశాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు.

నారీశక్తికి నిర్మాలా సీతారామన్ ప్రయాణం ప్రతీక

నిర్మలా సీతారామన్‌కు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి, ఆంధ్రప్రభ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరంగా అత్యధిక కాలం కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్న నిర్మలా సీతారామన్ నాయకత్వం దేశ ఆర్థిక ప్రస్థానాన్ని బలోపేతం చేసిందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తరుణంలో ఆమె ప్రస్థానం నారీశక్తికి ప్రతీకగా నిలుస్తోందని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంగళవారం ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారం, నిబద్ధతను పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. రాష్ట్ర అభివృద్ధ చట్ల ఆమె దూరదృష్టితో చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో నిర్మలా సీతారామన్‌కు సంపూర్ణ ఆరోగ్యం, శక్తి, దీర్ఘాయువు కలగాలని ఆకాంక్షించారు.

ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించాలి

రవాణా మంత్రి మండిపల్లి కోన శశిధర్‌కు సూచన

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ కు సూచించారు. మంత్రి మండిపల్లిని కోన శశిధర్ మంగళవారం సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రి మండిపల్లితో భేటీ అయ్యారు.ఈ సం దర్భంగా రవాణా శాఖ కార్యదర్శిగా మాతనంగా బాధ్యతలు చేపట్టిన శశిధర్ కి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. శాఖకు సంబంధించిన పలు అంశాలు, చేపట్టా ల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు.రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి మండిపల్లి కోన కు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ప్రకటన

షార్ట్ నిట్ నెం.51/డివి/2026-27 తేది:14-08-2026

పి.ఆర్.ఐ. డివిజన్, రాజమహేంద్రవరం పరిధిలో 1 పని చేయుటకు శంచనా విలువ: రూ.40.00 లక్షలకు షార్ట్ టెండర్లు ఆహ్వానించబడినవి. టెండరు కొట్మెంటు తేదీ: 28-08-2026, సా॥ 4.30 గంటల నుండి ఇ-మార్కెట్ ప్లేస్ http://.tender.apeprocurement.gov.in నుండు చూడవచ్చును. ఫోన్.0883-2442331

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, రాజమహేంద్రవరం
Ro.No.21206/CL/Adv/1/1/2021-22. Dt: 18.08.2026

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నెం.03 నుండి 06 వరకు/ఎఇ1/2026-27 తేది: 13-08-2026

కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్., పి.ఆ.యు. డివిజన్, భీమవరం పరిధిలో వివిధ పనులతో ముంజూరు కాబడిన 4 పనులకు అంచనా విలువ: రూ.75.05 లక్షలకు ఆన్‌లైన్ టెండరు కోరబడు చున్నవి. టెండర్ల స్వీకరణ తేది: 26-08-2026 నుండి 10-09-2026 మ॥ 3.00 గంటల వరకు. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పబ్లిక్ పోర్టల్ www.tender.apeprocurement.gov.in. వెబ్‌సైట్ నుండు చూడవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్., పి.ఆ.యు. డివిజన్, భీమవరం
Ro.No.21204/CL/Adv/1/1/2021-22, Dt: 18.08.2026

ప్రజా ప్రకటన

ఐశ్వరాల (ప్రజలకు మరియు ఇండోసాండ్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ (గతంలో రెలయన్స్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ గా పిలువబడేది) పాలిదారులకు తెలియజేయునది మేమగా, మా శాఖ పిం. G2, 1s అంతస్తు, SVR మార్కెట్ ఎక్సెక్, దోర్ నం. 79-7-19/2, శ్యామలా నగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్ర ప్రదేశ్, 533104 వరకు పనిచేయబడుతుంది. 18-10-2026 నుండి మూసివేయబడుతుంది.

ఈ కార్యాలయం నుండి జారీ చేయబడిన అన్ని పాలసీల కొరకు, పాలసీదారులకు సేవలు అందించడానికి కంపెని, ఇండోసాండ్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ (పూర్వం రెలయన్స్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ గా పిలువబడేది), కార్య ఖరీదు, మెడ అంతస్తు, దోర్ నం. 40-1-22/2, ఎం.జి.రోడ్ (బందర్ రోడ్), లెనిసెస్, బుటయాడ-520010 దగ్గరలోని ఉన్నతాధికారి ద్వారా నియమించబడింది.

ఇండోసాండ్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ (పూర్వం రెలయన్స్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క పాలసీదారులకు ఈ విషయాన్ని గమనించి, భవిష్యత్తులో కొత్త వినియోగదారులతో సంప్రదింపులనిమిత్తం ఇట్లు,

జాన్ ఏదుల రాజమండ్రి
జాన్ ఏదుల రాజమండ్రి
మేనేజర్ (కాంట్రాక్ట్ & ఆపరేషన్స్)
విజయవాడ
తేదీ: ఆగస్టు 19, 2026

IndusInd
ఇన్సూరెన్స్ బ్రోకింగ్ లిమిటెడ్

పెన్షన్ పాలసీలు ఉంటే, తమరికి పిలే ఆప్షన్ తెలుసుకోండి:
indusindinsurance.com | 022 4890 3000 (పిలుపు), 74004 20200 (వాట్సాప్), IRDAI రిజిస్ట్రేషన్ నం. ఇండోసాండ్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ (గతంలో రెలయన్స్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ గా పిలువబడేది). ISO 9001:2015 సర్టిఫైడ్ కంపెని. ఇక్కడ ఇచ్చిన కాల్‌సెంటర్ నంబర్లు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఖచ్చితమైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్ లేదా మీ పాలసీ పత్రాన్ని సంప్రదించండి. ఇండోసాండ్ అనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్, 1వ అంతస్తు, ఎంబసీ 247 పార్క్, ఎల్.బి.ఎస్. మార్గ్, విక్రోలి (పశ్చిమ), ముంబై-400083. కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U66603MH2000PLC128330.

ప్రయివేటు వర్సిటీల్లో ఇంజనీరింగ్ ప్రభుత్వ కోటా సీట్ల భర్తీకి అనుమతి

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రం లోని ప్రైవేట్ వర్సిటీలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రభుత్వ కోటా సీట్ల భర్తీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గుంటూరులోని చలపతి యూనివర్సిటీ, భీమ వరంలోని విష్ణు ఎమిళా యూనివర్సిటీలలో వివిధ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించిన ప్రభుత్వ కోటా సీట్ల భర్తీకి ఉన్నత విద్యా శాఖ అనుమతినిచ్చింది. చలపతి యూనివర్సిటీకి 1344, విష్ణు యూనివర్సిటీకి735 సీట్లు మంజూరు చేసింది. కొత్త ప్రైవేట్ యూనివర్సిటీలలో జన్వినర్ కోటా (35 శాతం) ఫీజు ఖరారు అయ్యే వరకు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించి గతంలో నిర్ణయించిన రూ. 47,000 తాత్కాలిక బేస్ ఫీజు వర్తిస్తుందని, ఏపీహెచ్‌ఈఆర్ఎంసీ తుది నిర్ణయం ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై తీర్పు 21కి వాయిదా

అమరావతి, ఆంధ్రప్రభ: వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై ఇరుపర్గాల వాదనలు ముగిశాయి. దింతో తీర్పు నిమిత్తం ఈనెల 21కి న్యాయమూర్తి వాయిదా వేసింది. జోగి రమేష్ కుటుంబం తనపై అదనపు ఎరకట్నం, చీటింగ్, హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ ఆయన కోడలు మేఘన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో జోగి రమేష్, జోగి రాము, సోదరి రమా సహా 11 మంది కుటుంబసభ్యులను నిందితులుగా చేర్చుతూ పోలీసులు హత్యా యత్నం, గృహహింస, ఎరకట్న నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. దినిపై తమను అరెస్టు నుండి రక్షణ కోరుతూ జోగి రమేష్ కుటుంబం విజయవాడ లోని మహిళా సెషన్స్ కోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. దినిపై మంగళవారం ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది కిలారు వినర్ధ వాదనలు వినిపిస్తూ జోగి రమేష్‌పై ఇప్పటివరకు 60కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయని, వపిని సెక్షన్ 353 క్రింద అధికారులను విధి నిర్వహణలో బిదిరించినట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని న్యాయ మూర్తికి తెలిపారు. అలాగే వపిపి సెక్షన్ 307 కింద మేఘనను హత్య చేసేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. సెక్షన్ 420 కింద మేఘనను చీటింగ్ చేసి ఉద్దేశ్య పూర్వకంగా మతం మార్చేందుకు ప్రయత్నించారని, సెక్షన్ 498ఎ క్రింద అదనపు ఎరకట్నం, కారు కావాలని ఆమెను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. డిఫెన్స్ తరపున న్యాయ వాది చేడిశెట్టి ఎన్మధరావు వాదనలు వినిపిస్తూ జోగి రమేష్‌పై కక్షపూరితంగా పెట్టిన కేసులే గానీ, ఏ కేసులోను శిక్ష విధించబడలేదన్నారు. ఈ కేసులో మేఘనను హత్యాయత్నానికి పాల్పడ్డారన్నది కేవలం అభియోగం మాత్రమేనని ఇందులో సరైన ఆధారాలు లేవన్నారు. ఎరకట్న వేధింపులకు పాల్పడినట్లుకూడా ఎటువంటి ఆధారాలు లేవన్నారు. పలు కోర్టులు ఇచ్చిన తీర్పులను ఈసం దర్భంగా న్యాయ మూర్తికి వివరించారు. మేఘన ను మతమార్పిడి చేసేందుకు కుటుంబసభ్యులు బలవంతం చేయలేదని, ఆమెను స్వేచ్ఛగా హిందూ మతసాం ప్రదాయాల ప్రకారం ఉండేందుకు ఎదిలేశారని, ఆమె శ్రీకాళహస్తి దేవస్థానానికి వెళ్లినట్లు ఒప్పుకున్నదని న్యాయ మూర్తి దృష్టికి తెచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయ మూర్తి తీర్పును ఈనెల 21ఎ తేదికి వాయిదా వేశారు.

మట్టికుప్పలో శవాలు,పుర్రెలు



దర్యాప్తు చేపట్టిన పోలీసులు

విశాఖపట్నం, ఆంధ్రప్రభ : గాజువాక పోలీస్‌స్టేషన్ పరిధిలోని షీలానగర్ జంక్షన్‌లో రోడ్డు విస్తరణ పనుల నిందర్భంగా మట్టికుప్పలో నాలుగు కుళ్లిపోయిన మృతదేహాలు, తొమ్మిది మానవ పుర్రెలు బయటపడటంతో కలకలం రేగింది. జీవీఎంసీ మట్టినుమంచేస్తుండగా దుర్వాసన రావడంతో తవ్వగా ఈ అవశేషాలు వెలుగు చూశాయి. శవాలతో పాటు పాత బొంతలు, తలగడలు, గుడ్డలు, పూలమాలలు కూడా లభించడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో డంపర్ లారీలో మట్టితో పాటు వీటిని తీసుకొచ్చి పడేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు, క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రాథమికంగా ఇవి ఇటీవల జరిగిన హత్యలకు సంబంధించినవి కాకుండా, శ్మశానవాటిక లేదా పాత సమాధుల ప్రాంతం నుంచి మట్టితో పాటు తరలివచ్చిన అవశేషాలు అయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. బయటపడిన మృతదేహాలు, పుర్రెలను పోస్టుమార్టం, శాస్త్రీయ పరీక్షల కోసం కేజీహెచ్‌కు తరలించారు. మట్టిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, డంపర్ లారీ, కాంట్రాక్టర్ వివరాలపై సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టయ్యింది. ఆపరేషన్ భోళా చేపట్టిన ఈగల్ ఫోర్స్ మంగళవారం ఓ రాకెట్‌ను ఛేదించింది. 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఒడిశా అడవుల నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న రూ.కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరాకు కింగ్ పిన్‌గా వ్యవహరిస్తున్న ఎదుగురిని అరెస్ట్ చేశారు. తనిఖీల్లో 100 మంది డ్రగ్స్ వినియోగదారులను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో 80 మందికి డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని, 38 మందిని డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించామని తెలిపారు. పట్టుబడిన వారిలో ఎడుగురు విద్యార్థులు కూడా ఉన్నట్లు తెలిపారు. మరో 42 మందిని డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈగల్ ఫోర్స్ తెలిపింది.

జీహెచ్ఎంసీలో అవినీతి అధికారి

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సూపర్‌వైజర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్‌లో మరో అవినీతి అధికారి లందం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. పూల్‌బాగ్ జీహెచ్ఎంసీ ఆఫీసులో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న ప్రభావతి రూ.20 వేలు లందం తీసుకుంటుండగా ఏసీబీ దాడిచేసి పట్టుకుంది. పూల్‌బాగ్ జీహెచ్ఎంసీ ఆఫీసులో అవినీతిపై బాధితుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఏసీబీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ప్రభావతి లందం తీసుకుంటూ దొరికిపోయారు. ఆమెను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ప్రభుత్వ అధికారులు లందం డిమాండ్ చేస్తే భయపడకుండా తమకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు కోరుతున్నారు. అవినీతి ఆరోపణలు వస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

MANAPPURAM FINANCE LTD. **వేలం నోటీసు**

CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

ప్రజలకు బహిరంగంగా మరియు తగుపాళ్ళిచ్చుకు నోటీసు ఇదమిత్థంగా తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన అకౌంట్‌లలో అక్కౌంట్లిచ్చిన బారాం ఆధరణలకు 18.09.2026 న ఈక్రింద ఇవ్వబడిన వివరాలు యందు ఉదయం 10 గంటల నుండి ఐదారం వేలం నిర్వహించాలని ప్రతిపాదించబడినది. ఋణస్థు లేదా ఇతరులు ఎవరైనా ఋణం తిరిగి చెల్లించడంలో విఫలమైన ఋణగ్రహీతల ఆస్తులను తనఖా బారాం ఆధరణలను మేము తిరుచేస్తున్నాము. తిరుచేయబడి వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేలం లేదా తేదిలో (ఎదైనా ముందు మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కింద్రలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

అక్కౌంట్ జాబితా:

ఆనుబంధం, 0105430700604753*, 7546, 7571, 7590, 7595, 7596, 7604, 7631, 7635, 7639, 7653, 7659, 7661, 7670, 7670, 7691, 7704, 7706, 7711, 0105640373602*, 0237, 0236, 0255, 0272, 0277, 0280, 0284, 0285, 0290, 0292, 0293, 0294, 0431, 0435, 0485, 0445, 0456, 0463, 0470, 0475, 0480, 0497, 0499, 0502, 0510, 0503, అంబాజీపేట, 0120110700585186, 0101, 0270, 0426, 0421, 0422, 0429, 0430, 0448, 0444, 0455, 0490, 0470, 0472, 0515, 0783, 0120110700005561, 0228, 0245, 0240, 0248, 0253, 4264, 4265, 4283, 4287, 4284, 4290, 4297, 4295, 4289, 4102, 4123, 4105, 4107, 4109, 4112, 4113, 4117, 4120, 4121, 4123, 4125, 4126, 4145, 4149, 4154, 4165, 4159, 4162, 4168, 4171, 4172, 4173, 4174, 4178, 4180, 4181, 4182, 4184, 4185, 4190, 4192, 4197, 4201, 4208, 4211, 4210, 4272, 4235, 4237, 4245, ద్రాక్షారామం, 0123420700317250, 7256, 7265, 7265, 7263, 0123470700006620, 8664, 8669, 8721, 8710, 8715, 8720, 8744, 8783, 8256, గొల్లపాలెం, 0135210700074612, 5549, 5551, 5555, 5554, 5560, 5601, 5608, 5610, 5615, 5621, 5627, 5635, 0185210700011854, 1857, 1860, 1874, 1876, 1879, 1877, 1870, 1880, 1862, 1898, 1886, 1901, 1905, 1930, 1900, 1921, 1920, 1980, 1947, 1950, 1962, 1967, 1968, 0305, 0309, కొల్లేటు, తూర్పు గోదావరి, 0122410700092421, 2497, 2427, 2453, 2455, 2464, 2466, 2474, 3507, 3512, 3513, 3514, 0122410700013984, 5465, 5429, 5523, 5525, 5529, 5531, 5534, 5535, 5537, 5538, 5544, 5547, 5548, 5577, 5579, 5580, 5582, 5583, 5585, 5589, 5592, 5598, 5599, 5601, 5605, 5608, 5610, 5617, 5618, 5671, 5679, 5631, 5632, 5634, 5640, 5644, 5648, 5652, 5653, 5654, 5655, 5656, 5675, మిక్కిలేరు, 0133800700003333, 8339, 8340, 8347, 8372, 8376, 8378, 8397, 8383, 8385, 8405, 8412, 8424, 0138800700003834, 8573, 8607, 9610, 8619, 8628, 8633, 8634, 8635, 0277, కావులపాలెం, 0113000700041037, 2127, 2467, 2478, 2483, 2484, 2487, 2491, 2506, 2529, 2530, 2585, 2580, 2582, 2560, 2578, 2574, 2568, 2590, 2590, 2595, 2600, 2602, 2603, 2620, 0119260700010392, 0414, 0428, 0431, 0460, 4824, 4836, 4844, 4847, 4870, 4871, 4872, 4873, 4876, 4877, 4878, 4880, 4882, 4883, 4710, 4711, 4717, 4718, 4720, 4728, 4728, 4730, 4737, 4738, 4739, 4740, 4742, 4743, 4747, 4749, 4755, 4757, 4765, 4766, 4771, 4775, 4781, 4782, 4802, 4805, 4807, 4811, 4812, 4815, 4820, 4821, 4822, 4823, 4824, 4825, 4826, 4840, 0136, రాజోలు, 0115050700003852, 2330, 2331, 2336, 2352, 2359, 2364, 2382, 0115050700008863, 4265, 4295, 4296, 4315, 4316, 4329, 4330, 4331, 4334, 4336, 4343, 4353, 4354, 4358, 4361, 4360, 4361, 4364, కాపవరం తూర్పు గోదావరి, 0124870700028648, 4668, 4702, 4703, 4725, 4740, 5606, 5609, 5615, 5627, 5660, 5663, 5670, 5681, 5689, 5696, 0134870730018878, 8083, 8090, 8712, 8712, 8710, 8719, 8781, 8787, 8765, 8769, 8767, 8792, 8798, 8796, 8705, 8771, 8777, 8761, 8761, 8750, 8750, 8737, 8801, 8807, 8809, 8810, 0200, తూర్పుగోదావరి, ఏలూరు-కాకినాడ, 0117280700028788, 0238, 0240, 0248, 0249, 0252, 0254, 0256, 0262, 0262, 0275, 0278, 0282, 0288, 0292, 0310, 0323, 0327, 0329, 0117280730022128, 8358, 8387, 8384, 8385, 8390, 8408, 8413, 8414, 8416, 8421, 8438, 8444, 8453, 8456, 8457, 8458, 8462, 8467, 8468, 8480, 8481, 8483, 8488, 8492, 8493, 8495, 8506, 8514, 8554, 8555, 8559, 8562, కామనకోడి పెంటపాడు, 0125620700029801, 0975, 8972, 8003, 8027, 8031, 8033, 8034, 8035, 8047, 8057, 0125620700074866, 4957, 4959, 4970, 4971, 4973, 4974, 4975, 4979, 4980, 4985, 4987, 4990, 4994, 4995, 4998, 5000, 5028, 5024, 5025, 5026, 5029, 5034, 5030, 5037, 5055, 5060, 5061, 5066, 5068, 5077, 5078, 5080, 5046, 5050, కామనకోడి జంక్షన్, 0123170700020019, 7502, 7503, 7505, 7510, 7515, 7521, 7528, 0113170730018119, 8120, 8151, 8178, 8178, 8181, 8192, 8196, 8201, 8210, 8211, 8212, 8220, 8221, 8230, 0248, వీవీ పాలెం సెంటర్ - రామచంద్రపురం, 0105360700001250, 1256, 1263, 1270, 1272, 1308, 1315, 1323, 1324, 1337, 0105360730010891, 1429, 1477, 1489, 1490, 0500, 0507, 3551, 3552, 3565, 3566, 3568, 3610, 0144, 0147, కేసవరం, 0126250700030007, 1321, 1329, 1330, 1335, 1337, 1373, 1385, 1389, 1391, 0126250730074866, 2827, 2853, 2862, 2867, 2868, 2887, 3001, 3020, 0097, గాడివుడ, రాజమండ్రి, 0122970700029073, 9965, 9999, 0008, 0020, 0021, 0027, 0028, 0030, 0032, 0041, 0055, 0056, 0090, 0091, 0122070730009924, 1970, 1978, 1985, 1997, 1999, 2011, 2014, 2020, 2021, 2023, 2032, గజేంద్రపాలెం, 0124940700036802, 8830, 8846, 8908, 8915, 8918, 9245, 9253, 9265, 9265, 9267, 9269, 9271, 9285, 9292, 9295, 9299, 0005, 0006, 0008, 0032, 0124940730023489, 9542, 9552, 9578, 9821, 9895, 9899, 9900, 9902, 9905, 9908, 9911, 9920, 9926, 0138200700074866, 4957, 4959, 4970, 4971, 4973, 4974, 4975, 4979, 4980, 4985, 4987, 4990, 4994, 4995, 4998, 5000, 5028, 5024, 5025, 5026, 5029, 5034, 5030, 5037, 5055, 5060, 5061, 5066, 5068, 5077, 5078, 5080, 5046, 5050, తాడేపల్లిగూడెం, 0123170700020019, 7502, 7503, 7505, 7510, 7515, 7521, 7528, 0113170730018119, 8120, 8151, 8178, 8178, 8181, 8192, 8196, 8201, 8210, 8211, 8212, 8220, 8221, 8230, 0248, వీవీ పాలెం సెంటర్ - రామచంద్రపురం, 0105360700001250,